# అక్కా, తమ్ముడూ

శ్రీమతి
పద్మావతీదేవి

జానకీ రాణికంటే ఏడాదే చిన్నవాడు ఆష్. మొన్ననే ఆరోఏడు వచ్చింది. వీళ్ళిద్దరూ రోజూ ఎన్నోసార్లు అతి స్నేహంగా ఆడుకుంటారు, ఆడుకుంటూనే కొట్టుకుంటారు. ఆ తగాదా తీర్చాలంటే ఎవరిపక్కా తప్పు కనపడకపోగా, వాళ్ళడిగే ప్రశ్నలకి మనకే నవ్వొవస్తుంది. అంత అల్లరివాళ్ళు వీళ్ళిద్దరూను. ఎంత ఆటలో ఉన్నా, ఎంత అల్లరిలో ఉన్నా కథలంటే పరుగెత్తుకు వస్తారా ఇద్దరూ. పిచ్చికకథా, కాకికథా 'ఆష్‌కి పనికిరావు. అభిమన్యుడిలాగా, అందర్నీ ఓడించ గల వీరునికథ కావాలి. ఆ వీరుడు అందరినీ ఓడించడం, అతని బాణాలకి బెదిరి అంతా పరుగెత్తడం కావాలి. యుద్ధగతిని వర్ణిస్తూఉంటే ఆకాశంతో, వెన్ను విరిచి కళ్ళు పెద్దవిచేసి ఊగుతూ ముద్దుగా వింటాడు. అందర్నీ ఓడించగల వీరుల కథలు ఎన్ని చెప్పినా వింటాడు ఆష్. అతని ఆటకి కావలసిన వస్తువులు గాలిపటం కాదు, కర్ర గుఱ్ఱం కాదు. విల్లూ, కత్తీ, టుపాకీ ఇవే అతనికి కావలసింది. ఆరేళ్ళవాడూ, అధికారరీత్యా అందర్నీ ఒక్క నిమిషం తనవైపు తిప్పుకుందామనే ఊహాలుగ సమర్థుడు. ఆష్ ఏ బస్సు ఎక్కినా ఏ ట్రాము ఎక్కినా, మధ్యమధ్యన విజిల్ ఊదుతాడు అల్లరికి. ఎక్కడివి అక్కడ అలా ఆగిపోవలసిందే. కండక్టరు బతిమాలితే గర్వంగా విజిల్ జేబులో పెడతాడు.

ఆష్ ఎంత ఆవేశంగలవాడో జానకీ రాణి అంత అమాయకురాలు. ఒకర్ని బాధించే సినీమాలుగాని సంఘర్షణలుగాని చూడలేదు. ముష్టికి ఎవరైనా వస్తే చేతికి ఏమి అందితే అది ఇస్తుంది. నక్షత్రాలు ఎలాగ పుడతాయనీ, పువ్వుల్లో ఇన్నిరకాలు ఎలా వచ్చాయనీ ప్రశ్నలవర్షం ఒక్కసారిగా కురిపిస్తుంది. ఎన్నివిన్నా ఆ కళ్ళల్లో ఇంకా సందేహాలు కనపడుతూనే ఉంటాయి.

"అమ్మా! బామ్మకాలు నయంఅయితే వెండి పాదం ఇస్తానందీ ఏమిటమ్మా."

"తిరుపతికి వెళ్ళి దేవుడికి ఇస్తుంది"

"ఎందుకలా ఇవ్వడం"

అలా మొక్కుకుంటే కాలు నయం అవుతుంది.

"అయితే బామ్మ ఇచ్చే వెండిపాదం దేవుడు తీసుకుంటూ డన్నమాట"

"ఆఁ"

"ఇస్తే కాలిబాధ పోతుందన్నమాట, అవునా"

"అవును"

"అయితే అమ్మా! మరీ నువ్వు నాన్నకి ఎంత చెప్పినా సిగరెట్టు మానడంలేదే. మనం దేవుడికి మొక్కుకుందాం."

"ఏమనీ... నాన్న సిగరెట్టు మానేస్తే వెండి సిగరెట్టు ఇస్తామనీ"

"అలాగే" అంది తల్లి నవ్వుతూను. బుద్ధి... నప్పుడల్లా తోటలోని పువ్వులన్నీ కోసి, పూ... ప్రసాదంఅంటూ అరటిపండు ముక్కలు ఇంట్లో అందరికీ పంచుతూఉంటారు ఆష్. జానకీ—ఆరోజు ప్రసాదంతీసుకునీ, ఇంత ఇష్టంతో పూజచేస్తున్న ఆబొమ్మ ఏమిటా అని గదిలోకి వెళ్ళి తొంగి చూశాను. ముంచెత్తిన పూలలోంచి అనురాగం కురిపిస్తూన్న కళ్ళతో బోసినోటితో నవ్వుతూ. ఆష్‌నీ జానకినీ ఆశీర్వదిస్తూన్న గాంధీజీ బొమ్మ చూశాను. ఈ పసిపిల్లల లేత హృదయాల్నికూడా ఆవరించుకున్న గాంధీజీనిచూస్తూ వాళ్ళతోపాటు నేనూ నమస్కారం చేశాను.

బొమ్మ ముందు పూలుతీసి నాతల్లో తురిమారు అక్కా, తమ్ముడూ.


## యువ ప్రచురణాలు

ఒక్కొక్కటి పన్నెండణాలు

| | |
|---|---|
| పాపం !!! | 'చలం' |
| బ్రాహ్మణీకం | 'చలం' |
| మారుపేర్లు | కుటుంబరావు |
| బడదీదీ | శరత్ బాబు |
| తోకచుక్క | 'చక్రపాణి' |
| పాతమంగళి | 'చక్రపాణి' |

ఈ ప్రచురణలతో
మా పాఠకులకు ఉగాది శుభ స్వాగతాలు

యువ బుక్ డిపో
43, ఆచారప్పన్ వీధి, మద్రాసు అండ్ తెనాలి